ప్రజాశక్తి
బుధవారం 29 జనవరి 2025
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

మంజూరు ఎప్పుడో?

- దరఖాస్తుకు అందుబాటులోకి రాని ఆన్‌లైన్ పోర్టల్
- ఉమ్మడి కృష్ణాజిల్లాకు కార్పొరేషన్ రుణాల లక్ష్యం రూ.117.65 కోట్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

'కార్పొరేషన్ రుణాలు పునరుద్ధరిస్తామని నేతలు ఇచ్చిన హామీలు కూటమి అధికారంలోకి వచ్చి ఏడు నెలలైనా ఆచరణకు నోచుకోలేదు. వివిధ కార్పొరేషన్‌లకు రుణ మంజూరు లక్ష్యాలను నిర్ధేశించినా దరఖాస్తులకు ఎపి ఆన్‌లైన్ బెనిఫిషరీ మేనేజ్‌మెంట్ సిస్టం (ఎపిఓబిఎంఎంఎస్)ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురాలేదు. దరఖాస్తు చేసుకునేందుకు పోర్టల్ కోసం పలువురు ఎదురుచూస్తున్నారు. మరో రెండు నెలల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో కార్పొరేషన్ రుణాలు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది.

కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని 4,751 మంది వెనుకబడిన కులాలు (బిసి), అగ్రవర్ణ పేదలు (ఇడబ్ల్యుసి), కాపుల్లో అర్హులైన వారికి బిసి కార్పొరేషన్ ద్వారా రూ.117.65 కోట్లు రుణాల పంపిణీ చేయాలని లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ధేశించింది. కృష్ణాలో 2,380 మందికి రూ. 59.27 కోట్లు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో 2,371 మందికి రూ. 58.38 కోట్లు రుణ లక్ష్యం. దీనిలో భాగంగా జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు రూ. 8 లక్షల్లో రూ. 4 లక్షలు రాయితీగా ఇవ్వనున్నారు. మినీ డైరీలు, గొర్రెలు, మేకల యూనిట్లు, కుమ్మరి, కమ్మరి, నేత కార్మికులకు సంబంధించిన వివిధ స్వయం ఉపాధి పథకాలకు బిసి, ఇడబ్ల్యుసిలకు రూ. రెండు లక్షల యూనిట్‌కు 75 వేలు, మూడు లక్షల యూనిట్‌కు రూ. 1.25 లక్షలు, ఐదు లక్షల యూనిట్‌కు రూ. 2 లక్షలు చొప్పున రాయితీ అందిస్తారు. లబ్ధిదారులైన కాపులకు యూనిట్ వ్యయంలో 50 శాతం రాయితీ ఇస్తారు. ఎంఎస్‌ఎంఇల ఏర్పాటు చేసే గ్రూపులు మొత్తం పెట్టుబడిలో 10 శాతం లబ్ధిదారుని వాటా చెల్లించాల్సి ఉంటుంది.

రెండు జిల్లాల్లో రాయితీలు ఇలా

కృష్ణాలో బిసిలకు 1,465 స్వయం ఉపాధి యూనిట్లకు 27.90 కోట్లు, 312 మంది అగ్రవర్ణ పేదలకు 5.40 కోట్లు, 509 మంది కాపులకు రూ.17.09 కోట్లు, మూడు నుంచి ఐదుగురు సభ్యులతో ఏర్పాటయ్యే ఎనిమిది కాపు గ్రూపులకు ఎంఎస్‌ఎంఇ యూనిట్లుకు ప్రభుత్వం రూ. 2 కోట్లు, బిసిలకు 30 జనరిక్ మెడికల్ షాపులకు రూ.2.40 కోట్లు, 56 మంది ఇడబ్ల్యుఎస్‌లకు జనరిక్ దుకాణాలు రూ. 4.48 కోట్లు రాయితీని ప్రభుత్వం అందించాలి. మూడు నుంచి ఐదుగురు సభ్యులతో ఉండే ఎనిమిది కాపు గ్రూపులు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఇ) ఏర్పాటుకు రూ. రెండు కోట్లు రాయితీ ఇవ్వనుంది. ఎన్‌టిఆర్ జిల్లాలో 1466 మంది బిసిల స్వయం ఉపాధి యూనిట్లకు రూ. 27,90 కోట్లు, 309 మంది ఇడబ్ల్యుఎస్‌లకు 5.35 కోట్లు, 508 మంది కాపులకు రూ. 17.07 కోట్లు, ఆరు కాపు గ్రూపులకు ఎంఎస్‌ఎంఇలో గ్రూపులకు రూ. 1.50 కోట్లు ప్రభుత్వం సబ్సిడీగా అందించాల్సి ఉంది. 30 మంది బిసిలకు రూ. 2.40 కోట్లు, 52 మంది ఇడబ్ల్యుఎస్‌లకు జనరిక్ మందుల దుకాణాల ఏర్పాటుకు రూ. 4.16 కోట్లు రాయితీ ప్రభుత్వం అందిస్తామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో రుణాల మంజూరుకు పెద్ద సంఖ్యలో ఆయా తరగతులు ప్రజలు ఎదురు చూస్తున్నారు.

సుర్యఘర్‌పై అవగాహనా ర్యాలీలో పాల్గొన్న ఎంపి శివనాథ్, కలెక్టర్ లక్ష్మీశ

ప్రతి ఇల్లు 'సూర్యఘర్' కావాలి

- విద్యుత్ ఛార్జీల భారం తగ్గించాలన్నదే లక్ష్యం
- ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

ప్రజలకు విద్యుత్ బిల్లుల చెల్లింపుల భారం తగ్గించేందుకు అమలు చేస్తున్న పిఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఇంటిని సూర్యఘర్ వెలుగులతో నింపి హరివిల్లు చేసుకోవాలని ఎంపి కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన ర్యాలీని మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో కలిసి ఎంపి ప్రారంభించారు. పటమట ఎన్‌టిఆర్ సర్కిల్ నుండి ప్రారంభమైన ర్యాలీ గురునానక్ కాలనీ వరకు సాగింది. అనంతరం గురునానక్ కాలనీలో సోలార్ ప్యానెల్‌ను అమర్చిన గృహాన్ని సందర్శించి లబ్ధిదారుని అభినందించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో లబ్ధిదారులు ఇంటిపై సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటు చేసుకోవడం ద్వారా తయారైన విద్యుత్‌ను ఉచితంగా గృహ అవసరాలకు వినియోగించుకోవడం ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. లబ్ధిదారులు రూ.2 లక్షల విలువైన 3 కేడబ్ల్యు సోలార్ ప్యానెల్‌ను రూ.78 వేల ప్రభుత్వ రాయితీతో పొందవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన సొమ్మును తక్కువ వడ్డీతో బ్యాంకు రుణంగా పొందొచ్చన్నారు. దాదాపు 20 ఏళ్ల పాటు ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందొచ్చని వివరించారు. 3 కేవీ వ్యవస్థ ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉత్పత్తి చేయొచ్చని, మన అవసరాలకు సరిపడా మిగిలిన (మిగతా 2లో)

రోడ్డు భద్రతపై ర్యాలీని ప్రారంభిస్తున్న పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

మార్చి నుంచి నిబంధనలు కఠినం

- పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

ప్రజాశక్తి-విజయవాడ

రోడ్డు భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు ది కృష్ణ డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగమోతు రాజా ఆధ్వర్యంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్ నుండి బందర్ రోడ్డులోని పిడబ్ల్యుడి గ్రౌండ్ వరకు సుమారు 200 మందితో రోడ్ సేఫ్టీ ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ ర్యాలీని నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాల మేరకు వచ్చే మార్చి ఒకటి నుంచి జరిమానాలు మారతాయన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్, త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ లాంటి విషయాల్లో జరిమానా పెరగడమే కాకుండా జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉందన్నారు. హైకోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. రవాణా శాఖ నిర్వహిస్తున్న 36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో పలు అవగాహనా (మిగతా 2లో)

భారత రాజ్యాంగం విశిష్టమైనది

ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ న్యాయవాది రాజేంద్రప్రసాద్

సదస్సులో మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

ప్రజాశక్తి-విజయవాడ: ప్రపంచ ప్రజాస్వామిక దేశాల్లో భారత రాజ్యాంగం విశిష్టమైనదని ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు, ప్రముఖ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. అటువంటి గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిదని చెప్పారు. విజయవాడ గవర్నర్‌పేటలోని బాలోత్సవ భవన్‌లో మంగళవారం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ ప్లాటినం జుబ్లీ సందర్భంగా 'భారత రాజ్యాంగం - ఒక సజీవ పత్రం' అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దేశాల రాజ్యాంగాలు అధ్యయనం చేసి, మన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేట్లు భారత రాజ్యాంగం రూపొందించబడిందని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వంగా భారత సంస్కృతి ఎదగడానికి రాజ్యాంగం దోహదపడిందన్నారు. దేశంలో ఫెడరల్ వ్యవస్థ నిలదొక్కుకుని, రాష్ట్రాల సమాఖ్యగా దేశం (మిగతా 2లో)



రామచంద్రాపురం వద్ద పరిశీలిస్తున్న సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు

రామచంద్రాపురం రెగ్యులేటర్ పరిశీలన

వార్త 8లో

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

ప్రజాశక్తి-విజయవాడ: సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ వాడకాన్ని నిషేధించడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఇన్‌చార్జి ప్రజారోగ్య విభాగం ముఖ్య అధికారి (సిఎంఒహెచ్) డాక్టర్ సురేష్‌బాబు ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్ నిషేదంపై ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో శానిటరీ ఇనిస్పెక్టర్స్, ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఎంఒహెచ్ మాట్లాడుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు నిషేదించాలని కోరారు. 120 మైక్రోన్ల లోపు ఉన్న క్యారీ

బ్యాగులు ఎక్కడున్నా, ఎవరు వినియోగించినా, ఏ షాపులో అమ్ముతున్నా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యర్థ నిర్వాహణలో ఎటువంటి అలసత్వం వహించరాదని అన్నారు. నగరాన్ని పారిశుధ్య నిర్వహణలో మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ సిబ్బందిని పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని చెప్పారు. నగరాన్ని సుందరంగా ఉంచేందుకు చెత్త సేకరణ ప్రతిరోజు జరగాలని ఆదేశించారు. దీనికి కావాల్సిన వాహనాలు ఉపయోగపడేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సూపరిండెంటింగ్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) పీ సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్‌రెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

ఈవిఎంలకు పటిష్ట భద్రత : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. నెలవారీ సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడి మార్కెట్ యార్డులో ఈవీఎంలను భద్రపరిచే గోదామును మంగళవారం కలెక్టర్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ టీవీ కెమెరాలతో గోదాముకు ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందజేయడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, ఎన్నికలు, పోలీస్ తదితర విభాగాల సమన్వయంతో ఈవీఎం గోదాము వద్ద నిరంతర పర్యవేక్షణతో గట్టి నిఘా పెట్టినట్లు వివరించారు. తనిఖీలో డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ చంద్రమౌళి, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, విజయవాడ రూరల్ తహసీల్దార్ బి.సుగుణ, రామయ్య (టీడీపీ), రాజా (బీజేపీ), ఏసుదాసు (ఐఎన్‌సీ) పాల్గొన్నారు.

సమిష్టి కృషితో రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

భద్రమైన సమాజానికి సురక్షిత రహదారులపై సురక్షిత డ్రైవింగ్ కీలకమని.. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రహదారి భద్రతకు బాధ్యతగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (జనవరి 16-ఫిబ్రవరి 15) సందర్భంగా కష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ (కేడీఎల్‌వోఏ) ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ భాగస్వామ్యంతో మంగళవారం నగరంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా బెంజ్ సర్కిల్ వద్ద రహదారి భద్రతా ర్యాలీని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర్ బాబు ప్రారంభించగా..కలెక్టరేట్ వద్ద ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతిఒక్కరూ రహదారులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఓ ఉద్యమ స్ఫూర్తితో రహదారి ప్రమాదాలు జరక్కుండా కృషి చేయాలన్నారు. అమూల్యమైన మన జీవితాలు రహదారి ప్రమాదాల వల్ల చిన్నాభిన్నం కాకూడదని, ఈ విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రమాదం జరిగాక బాధపడేకంటే, జరక్కుండా జాగ్రత్తపడటం అత్యుత్తమమని పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రధానంగా బ్లాక్‌స్పాట్‌లపై దష్టిసారించి తగిన చర్యలు తీసుకుంటున్నామని.. ఏవైనా లోపాలు ఉంటే యుద్ధప్రాతిపదికన సవరిస్తున్నట్లు వివరించారు. రవాణా, రహదారులు-భవనాలు, పోలీస్, ట్రాఫిక్ తదితర విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు రహదారి భద్రతా కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు, రంబల్ స్టిక్టర్స్ వంటివి ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. రహదారి భద్రత విషయంలో రవాణా, పోలీసు, ట్రాఫిక్ తదితర శాఖలు చూపుతున్న చొరవతో పాటు లారీ యజమానుల అసోసియేషన్ కూడా బాగా కృషి చేస్తుండటం అభినందనీయమని ఇదే స్ఫూర్తిని మనమందరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీఎల్‌వోఏ ప్రెసిడెంట్ నగుమోతు రాజా, జనరల్ సెక్రటరీ ఏవీవీ సత్యనారాయణ, డీటీసీ ఎ.మోహన్, ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు హాజరయ్యారు.

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరపాలక సంస్థ మినిస్టీరియల్ అండ్ అల్ ఎంప్లాయూస్ అసోసియేషన్ క్యాలెండర్‌ను కమిషనర్ ధ్యానచంద్రఆవిష్కరించారు. 2004 నుండి సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో వున్న పలు సమస్యలను ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ దారా రాంబాబు, జనరల్ సెక్రెటరీ ఎస్వీయస్ చలం, వైస్ ప్రెసిడెంట్ మురళి కష్ణ, జాయింట్ సెక్రెటరీ ప్రతాప్ కుమార్, జగదీష్, ట్రెజరర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

ప్రతి ఇల్లు 'సూర్యఘర్' కావాలి

సౌర విద్యుత్‌ను గ్రిడ్‌కు ఇవ్వడం ద్వారా ఆదాయం పొందవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల ఇళ్లకు సోలార్ విద్యుత్ ప్యానెల్‌ను అమర్చి జిల్లాను అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. లక్ష మందికి పైగా లబ్ధిదారులకు బ్యాంకుల నుండి రుణాలను మంజూరు చేయాలని నిర్ణయించామన్నారు. ఇప్పటివరకు సుమారు 800 మంది లబ్ధిదారులు రుణాల కొరకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు దాదాపు 70 వేల మంది లబ్ధిదారులు ప్యానెల్‌ను పొందేందుకు పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హెచ్‌యం ధ్యానచంద్ర, అదనపు కమిషనర్ డా.డి.చంద్రశేఖర్, పివోయుసిడి పి.వెంకటనారాయణ, జోనల్ కమిషనర్ ప్రభుదాస్, డీఆర్‌డీఏ పీడీ కె.శీనివాస్‌రావు, ట్రాన్స్ కో ఎస్‌ఇ ఎ.మురళీమోహన్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం విశిష్టమైనది

పురోగమించటానికి బాట వేసిందని చెప్పారు. లౌకికతత్వాన్ని, సమ భావనను ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో ఉండాలని చెప్పింది రాజ్యాంగమని పేర్కొన్నారు. సహజ వనరులు, మౌలిక సదుపాయాలు ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలన్నారు. పౌరులకు కల్పించిన బాధ్యతలను హక్కులను గుర్తు చేసుకుని వ్యవహరించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని చెప్పారు. ఈ రాజ్యాంగాన్ని తూట్లు పొడిచే ఎటువంటి చర్యలనూ ప్రజాస్వామిక వాదులు అనుమతించబోరని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇవి తులసిరావు, సిహెచ్ కళాధర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి జి కిషోర్‌కుమార్, ఎన్‌ఎంకె ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుంకర రాజేంద్రప్రసాద్

మార్చి నుంచి నిబంధనలు కఠినం

కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలనే నిబంధన కఠినంగా అమలు చేస్తామన్నారు. ప్రస్తుతం నగరంలో 84 శాతం వాహనదారులు హెల్మెట్ వాడుతున్నారన్నారు. అస్త్రం అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాఫ్ట్‌వేర్ ద్వారా ఎప్పటికప్పుడు గమనిస్తున్నామన్నారు. ఫ్లెక్సీలు, అవగాహనా ర్యాలీలు, ఇతర కళారూపాల ద్వారా ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తినాయుడు, ఏడిసిపి ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ కాలనీ కాదు... ఇకపై భగీరథ కాలనీ

ప్రత్యేక కేంద్రాల ద్వారా ఆధార్ చిరునామాలో మార్పులు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: 62వ డివిజన్ పరిధిలో ప్రస్తుతం పాకిస్తాన్ కాలనీగా పిలుస్తున్న ప్రాంతాన్ని చట్ట ప్రకారం భగీరథ కాలనీగా నామకరణం చేయడం జరిగిందని, ఈ ప్రాంత నివాసితుల్లో ఇప్పటి వరకు సుమారు 60 మంది ఆధార్ చిరునామాను మార్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో పలువురు ప్రజాప్రతినిధులతో పాటు రాష్ట్ర సగర్ రాజపుత్ (క్షత్రియవర్ణ సగర) సేవా సమితి సభ్యులు, స్థానికులు సమర్పించిన విజ్ఞప్తి లేఖలను పరిగణనలోకి తీసుకొని ఏపీ మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 418 ప్రకారం భగీరథ కాలనీగా నామకరణం చేసే అంశాన్ని కౌన్సిల్ ముందుంచడం జరిగిందన్నారు. సదరు కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించి ఉత్తర్వులు జారీచేసిన మీదట ఈ ప్రాంత నివాసితులకు సంబంధించిన ఆధార్ కార్డుల్లో చిరునామాను మార్చేందుకు మూడు ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసి మున్సిపల్, గ్రామ వార్డు సచివాలయ విభాగం, రెవెన్యూ, ఆధార్ అధికారులు సమన్వయంతో చిరునామాలను మార్పు చేయడం జరిగిందన్నారు. దాదాపు 270 మందికిగాను పాకిస్తాన్ కాలనీగా ఉన్న 80 మందిలో ఇప్పటికే 60 మంది చిరునామాను మార్చినట్లు వివరించారు. ఇంకా ఎవరైనా ఉంటే ఆధార్ కేంద్రాన్ని సందర్శించి, చిరునామాను మార్చుకోవచ్చని తెలిపారు. ఇప్పటినుంచి సంబంధిత ప్రాంతాన్ని భగీరథ కాలనీగా అధికారికంగా పిలవబడుతుందని లక్ష్మీశ ఆ ప్రకటనలో వివరించారు.

CHANGE OF NAME

I, PURUSHOTTAPATNAM SHAIK SHAGERA BHANO W/o. SHAIK MAQBOOL AHMED (old name) D.No.18/207, D.No.301, Marwa Enclave, Near Madina Masjid, Sanath Nagar, Vijayawada, NTR District, Andhra Pradesh My Name has been changed to **SHAIK QANITA (New name)**.Hereafter my name is known as **SHAIK QANITA.**

స్థలం డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ బొబ్బూరి రామయ్య గారి కుమారుడు బొబ్బూరి వేగయ్య, నివాసం : డోర్ నెం. 76-17-498, ఊర్మిళా నగర్, విజయవాడ. నున్న గ్రామపంచాయతీ పరిధిలోని స్థలం, ఆర్.ఎస్. నెం. 794/1, 798/2ఎ రు, 2వ వాల్యూమ్ 116 ల 118 పుటలలో నెం. 56/1996గా డాక్యుమెంట్ నెం. 3114/2000, గుణదల సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిష్టర్ కాబడిన స్థలం తాలూకా డాక్యుమెంట్, విజయవాడ గాంధీనగర్, ఎంఆర్ఓ ఆఫీసు ఎదురుగా వున్న జిరాక్స్ షాపులో జిరాక్స్ తీయించుకొని ఇంటికి వెళుతుండగా, కవరులో వుంచి బండిమీద వెళు చుండగా గాంధీనగర్ ఎంఆర్ఓ ఆఫీసు దగ్గర పైన తెలిపిన డాక్యుమెంట్ పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల వాటిని చట్టవిరుద్ధంగా విక్రయించినా, బదిలీ చేసినా, అన్యాక్రాంతము చేసినా అట్టి వారిపై చట్టపరమైన చర్య తీసుకొనబడును. ఎవరికైనా దొరికిన యెడల క్రింది ఫోన్ నెం.కి తెలుపగలరు.

కొల్లు కృష్ణమోహన్,
అడ్వకేట్.
సెల్: 7680002217

ప్రకటన

నా క్లయింటు మరియు కృష్ణాజిల్లా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు నగర పంచాయితీ ఏరియాలోని శాయిమహాల్ సెంటర్, డోర్ నెం.12-75న్న కాపురస్తురాలు షఫీవుల్లా గారి భార్య రిజ్వాన బేగం అనువారు నాకు ఇచ్చిన సమాచారం మేరకు యావన్మందికి తెలియచేయునది ఏమనగా-

నా క్లయింటు పేర ఉయ్యూరు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో ది.13-05-2019న దస్తావేజు నెం. 1832/2019గా రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు ఒరిజినల్ ఫోటోస్టాట్ తీయించుకొను నిమిత్తం ది.23-01-2025న ఉదయం సుమారు గం.11-00ల సమయంలో సాయిమహాల్ సెంటర్ నుండి కోర్టు సెంటరుకు వెళ్ళుచుండగా దారి మధ్యలో ఎక్కడో పోయినది. సదరు దస్తావేజు కొరకు ఎంత వెదికినను దొరకలేదు. కావున పై తెల్పిన విక్రయ దస్తావేజు నెం. 1832/2019రు ఒరిజినల్ ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నా అడ్రస్సుకు గాని లేక పై తెల్పిన నా క్లయింటు అడ్రస్సుకు గాని అందచేయ వలసినది లేదా నా సెల్ నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను.

వుయ్యూరు
8.28-01-2025

ఇట్లు
నన్నం సుదర్శనరావు
గుర్రాల లక్ష్మీనారాయణ
న్యాయవాదులు :: ఉయ్యూరు
సెల్ నెం. 99594 84330, 83281 27725

ప్రకటన

బలే సురేష్, తండ్రి : బలే లాజర్, 1/555-ఎ2, హాస్పిటల్ సెంటర్ దగ్గర, బాపూజీనగర్, గుడివాడ అను నా క్లయింట్ సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా... నా క్లయింటు తన శాలరీ నిమిత్తం కొంతకాలంగా సేవింగ్స్ అకౌంట్ నెం. 20395830792 తో ఆర్థిక లావాదేవీలు జరుపు తున్నారు. ది.2-12-2024న బైక్‌పై ప్రయాణిస్తున్న ప్పుడు నా క్లయింట్ చేత సంతకం చేయబడిన ఖాళీ చెక్కులు, ఖాళీ ప్రామిసరీ నోట్లు వున్న బ్యాగ్ పడిపోయినది. చెక్కు నెంబర్లు : **1) 126892 2) 126893 3) 126895 4) 233331 5) 233333 6) 233334** కావున పైన తెలిపిన చెక్కులు కలిగిన బ్యాగు ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ తెలిపిన నా క్లయింట్ అడ్రస్‌నకు గానీ, లేదా నాకు గానీ తెలుపగలరు. అదే విధంగా ఎవరైనా ఈ చెక్కులతో లావాదేవీలు జరిపిన యెడల నా క్లయింటు బైండోవర్ కాజాలరని తెలియజేయడమైనది.

అడ్రస్ :
బలే సురేష్, తండ్రి : బలే లాజర్
1/555-ఎ2, హాస్పిటల్ సెంటర్ దగ్గర,
బాపూజీనగర్, గుడివాడ.
సెల్ : 99495 43824

ఇట్లు
యామినిదేవి,
అడ్వకేట్, గుడివాడ
సెల్ : 81791 38910

మెగా డిఎస్‌సి పరీక్షల తేదీలు ప్రకటించాలని ధర్నా

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించడమే కాక తేదీలు కూడా తక్షణమే ప్రకటించాలని ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మంగళవారం అవనిగడ్డలోని పార్కు వద్ద నుండి డివైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామన్న ఆధ్వర్యంలో డీఎస్సీ విద్యార్థులు ర్యాలీగా బయలుదేరి రాజీవ్ సెంటర్ సమీపంలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకార సందర్భంగా మెగా డీఎస్సీ పై చేసిన మొదటి సంతకం హామీ ఏమైందని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మెగా డీఎస్సీ కోసం అనేక పోరాటాలు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారుజ మెగా డీఎస్సీ పోరాటం ఎన్నికల ముందు రాజకీయ జెండాగా మారిందని గుర్తు చేశారు. ఆనాడు తాము అధికారంలోకి వస్తే మొదట్లో అమలు చేసేది మెగా డీఎస్సీ అని చెప్పి ఎన్నికల ముందు యువతకు హామీ ఇచ్చి నేడు కాలయాపన చేయడం అన్యాయం అన్నారు. ఇప్పటికే డీఎస్సీ లేక ఏడేళ్లు అవుతుందని ఇంకా ఓపిక పట్టే పరిస్థితి యువతకు లేదని, పోరాటాలతోనే ప్రభుత్వానికి సమాధానం చెబుతామని హెచ్చరించారు. కనీసం విద్యాశాఖ మంత్రి అయినా పలానా రోజు డీఎస్సీ షెడ్యూల్ ఇస్తామని చెప్పే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో దాదాపు పది లక్షల మంది నిరుద్యోగులు డీఎస్సీ కోసం ఎదురుచూస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వైసీపీ యువజన విభాగం నాయకులు గౌతమ్ పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులు రఘు, ప్రవీణ్, శ్రీను, పావని తదితరులు పాల్గొన్నారు.

సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి, గుడ్లవల్లేరు : కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో జిల్లాల్లో సోలార్ విద్యుత్ వినియోగించడానికి ఈ నెల వచ్చిన దరఖాస్తులలో గుడివాడ డివిజన్ రెండో స్థానంలో ఉందని ఎలక్ట్రిసిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జిబి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన సింగలూరులోని గ్రామస్తులకు సోలార్ విద్యుత్ వినియోగంపై కలిగే ఉపయోగాలను వివరించేందుకు ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఈఈ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఒక్క నెలలోనే గుడివాడ డివిజన్లో 10 మండలాలకు 33 వేల 392 దరఖాస్తులు సోలార్ విద్యుత్తు వినియోగానికి తమ విద్యుత్ కార్యాలయానికి వచ్చాయని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పల్లెల్లో కేవలం సోలార్ విద్యుత్తు వెలుగులే ప్రసరించనున్నాయని పేర్కొన్నారు. సోలార్ విద్యుత్తో పల్లెల్లో వెలుగులు నింపడం వలన రాబోయే తరాలకు విద్యుత్తు కొరత రాకుండా చేయవచ్చునని చెప్పారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ తోట ఏసుపాదం, విద్యుత్తు ఏడి టి కిరణ్ బాబు ఎస్బిఐ గుడ్లవల్లేరు బ్రాంచ్ మేనేజర్ ఎం మనోజ్ కుమార్, విద్యుత్ ఏఈ ఎస్ వర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

సాయం అందిస్తున్న బండి రామకృష్ణ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండ లం పోతేపల్లి పంచాయతీ పరిధిలోని ఉల్లిపాలెం గ్రామానికి చెందిన చిల్లా పాండురంగారావు ఇటీవల ప్రమాద బారినపడి ఒక కంటి చూపుతో పాటు వినికిడిని పూర్తిగా కోల్పోయారు. పోతేపల్లి జనసైనికుల సహకారంతో సోమవారం రాత్రి పాండు రంగారావును పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25 వేల రూపాయలను బండి రామకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లా డుతూ కంటిచూపుతో పాటు వినికిడిని కోల్పోయిన పాండు రంగారావును అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. జనసేన నగర అధ్యక్షులు గడ్డం రాజు, పోతే పల్లి జనసేన నాయకులు బండి శివ, వేముల వెంకటేశ్వరరావు,తోట రాజేష్, శ్రీపతిచంద్రం పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం


ముఖేష్ (ఫైల్)

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : యువకుడు అదృశ్యమైన ఘటనపై గుడ్లవల్లేరు పోలీస్‌స్టేషన్లో కేసు నమోదైంది. ఎస్సై ఎన్‌వివి సత్య నారాయణ మాట్లాడుతూ గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన ముఖేష్ (22) సోమ వారం రాత్రి నుండి కనిపించడంలేదని బంధువులు ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని లాకు దిగువ కూరాడ ప్రతిభ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు గోపిశెట్టి శ్రీనివాసరావు గుండెనొప్పి తో మంగళవారం మృతి చెందారు. కొన్ని ఏళ్లగా పాఠశాల ద్వారా అనేకమందికి విద్య బోధన అందించి ఉన్నత స్థాయిలో ఎంతోమంది ఉన్నారు. ఈ సందర్భంగా ఆత్మకు శాంతి చేకూరాలని సాయి విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మానం పాటించారు.

సుబ్బారావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పామర్తి సుబ్బారావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : నాటక రంగంలో గుడివాడ ఖ్యాతిని నలుదిశలా చాటి క్రమశిక్షణ గల కళాకారుడు పామర్తి సుబ్బారావు అని, ఆయన గుడివాడ నాటక కళావైభవానికి ప్రతీక అని పలువురు వక్తలు అన్నారు. సోమవారం స్థానిక కైకాల కళామందిరంలోని పామర్తి సుబ్బారావు 21వ వర్ధంతిని నిర్వహించారు. తొలుత పామర్తి సుబ్బారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన వర్ధంతి సభలో పలువురు మాట్లాడుతూ క్రమశిక్షణ గల కళాకారుడు పామర్తి జీవితం భావితరాలకు ఆదర్శనీయమన్నారు. అనంతరం పామర్తి కుటుంబీకులు జాన్సీ సేవా అవార్డులను పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

31న మచిలీపట్నంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : నైపుణ్యాల అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో శిక్షణ తో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఈ నెల 31 శుక్రవారం మచిలీపట్నం లోని బైపాస్ రోడ్‌లోని కృష్ణవేణి ఐ.టి.ఐ కళాశాలలో "పరిశ్రమ ఆధారిత స్కిల్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ప్రకటనలో తెలిపారు. 18 నుండి 25 సంవత్సరాలలోపు యువకులు మాత్రమే అర్హులని ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు 99664 89796 నంబర్ను సంప్రదించాలన్నారు.

బందరు, నందివాడ మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

హెల్మెట్ ఉపయోగాలపై బైక్ ర్యాలీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు, జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు మచిలీపట్నం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ.వి. శివకుమార్, చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో ప్రత్యేక బైక్ ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీ బందర్ కోనేరు సెంటర్ నుండి లక్ష్మీ టాకీస్ సెంటర్, పరాసుపేట, కోట వారి తుళ్ల సెంటర్ మీదుగా తిరిగి కోనేరు సెంటర్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పోలీసులు ద్విచక్ర వాహనాలతో పాల్గొని, ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పాటించడం, హెల్మెట్ ధరించడం ఎందుకు అవసరమో స్పష్టంగా తెలియజేశారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఏ.వి. శివకుమార్, చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజాశక్తి - నందివాడ(గుడివాడ) : హెల్మెట్ వినియోగంపై నందివాడ మండలం జనార్ధన పురంలో పోలీసులు బైక్ ర్యాలీతో ప్రజలకు అవగాహన కల్పించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం, హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తూ, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు, నందివాడ ఎస్.ఐ కె.శ్రీనివాస్ సిబ్బందితో కలిసి మంగళవారం జనార్ధనపురం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో హెల్మెట్ ధరించడం ప్రాణాలను రక్షించే ప్రధానమైన చర్య అన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించడం ద్వారా రక్షణ పొందడం మాత్రమే కాకుండా, నూతన తరాలకు ఆదర్శంగా నిలవాలని చెప్పారు. ప్రతిరోజు ఎన్నో రోడ్డు ప్రమాదాలను చూస్తున్నామని, ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అటువంటి పరిస్థితులు మీ వరకు రాకుండా ఉండాలంటే హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, శక్తి బందం, ద్విచక్ర వాహనదారులు నందివాడ మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

30న విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మహాత్మా గాంధీ 77వ వర్ధంతి పురస్క రించుకొని అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో గ్రామీణ యువజన వికాస సమితి గాంధీ క్షేత్రం కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వ్యాసరచన, దేశభక్తి గేయాల పోటీలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. గురువారం ఉదయం 9:30 గంటలకు జూనియర్ విభాగంలో 10వ తరగతి లోపు విద్యార్థులకు స్వాతంత్ర సమపార్జనలో గాంధీ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయని, అనంతరం 10:30 నుండి 11:30 గంటల వరకు దేశభక్తి గేయాల పోటీలు ఉంటాయన్నారు. సీనియర్స్ విభాగంలో ఇంటర్మీడియట్ నుండి ఆపై చదువులు చదివే విద్యార్థులకు గాంధీజీ సిద్ధాంతాలు నేటి సమాజానికి వాటి ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. ఇతర వివరాల కోసం 99494 17719 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

రామకృష్ణకు ఘన నివాళి

రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - గుడివాడ : సిటి కేబుల్ రంగ పితామహుడు స్వర్గీయ పొట్లూరి రామకృష్ణ 61వ జయంతిని మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని సిటికేబుల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సిటికేబుల్ యాజమాన్యం, సిబ్బంది రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిటికేబుల్ యాజమాన్యం కొల్లి నారాయణ ప్రసాద్, ఇడుపుగంటి అర్జునరావులు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం లేని నాటి రోజుల్లో కేబుల్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చి అతి పిన్న వయస్సులో సిటికేబుల్‌కు బీజం వేసిన గొప్ప వ్యక్తి రామకృష్ణ అని పేర్కొన్నారు. దేశంలోని ప్రతిఒక్కరి ఇంటికి వినోదం అందించేలా ఆయన చేసిన కృషిని మరువ లేమని కొనియాడారు. నాడు ఆయన కష్టి ఫలితంగా నెలకొల్పిన సిటికేబుల్ ద్వారా నేడు లక్షలాది మంది స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. ఆయన ప్రయాణం నేటి యువతరానికి స్ఫూర్తి అన్నారు. కేబుల్ రంగంలో సాంకేతికంగా మనం ఎంత అభివృద్ధి చెందిన కేబుల్ రంగ పితామహుడు అయిన పొట్లూరి రామకృష్ణ సేవలను ఎన్నటికీ మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటికేబుల్ యాజమాన్యం పాల్గొన్నారు.

ప్రజలకు ప్రభుత్వ పథకాలపై మరింతగా అవగాహన కల్పించాలి

: ఎంపి కేశినేని శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : గత ప్రభుత్వ ఆరాచక పాలనపై ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చి, ప్రజాగళం వినిపించటంలో ఐటిడిపి కీలకపాత్ర పోషించిందని అంతకు మించిన బాధ్యతతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై సోషల్ మీడియా ద్వారా మరింతగా అవగాహన కల్పించాలని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. జిల్లా ఐటిడిపి కార్యవర్గ సభ్యులతో గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం ఎంపి కేశినేని శివనాథ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఐటిడిపి అంటే ఒక బాధ్యత, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చామని విశ్రాంతి తీసుకోకుండా మరింత చురుగ్గా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ నియోజవకర్గ ఐ.టి.డి.పి అధ్యక్షుడు చిరుమామిళ్ల కష్ణ, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బోగతా రవితేజ, పార్లమెంట్ నియోజకవర్గ ఐటిడిపి కార్యనిర్వహక కార్యదర్శి నక్కబోయిన దుర్గ జగదీష్, స్టేట్ ఐటిడిపి కార్యదర్శి కొలా దుర్గారావు, తిరువూరు, మైలవరం, నందిగామ, విజయవాడ వెస్ట్, విజయవాడ ఈస్ట్, విజయవాడ సెంట్రల్ ఐటిడిపిలు, మంగరాజులతోపాటు ఐటిడిపి మండల, గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దుర్గారావు

సమస్యలపై సంఘటితంగా పోరాడాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంతా సంఘటితంగా ఉంటే ఏ సమస్యనైనా పోరాడి పరిష్కరించుకోగలమని సిఐటియు జిల్లా నాయకులు కె.దుర్గారావు అన్నారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మహిళలతో వాంబేకాలనీలోని ఎఫ్‌బ్లాక్, జి బ్లాక్‌లలో ఐద్వా డివిజన్ కార్యదర్శి రత్నకుమారి ఆధ్వర్యంలో ప్రాంతీయ కమిటీలు ఏర్పాటు చేశారు. కె.దుర్గారావు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోటీపడుతూ భారాలు విపరీతంగా ప్రజలపై వేస్తుందని, విద్యుత్ ఛార్జీలు పెంచి, నిత్యావసర ధరలు పెంచి, ప్రజలపై భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు సరిగా లేక, చాలీచాలని వేతనాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా సంఘం జిల్లా నాయకులు జి.సుజాత మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేని పరిస్థితుల్లో ఉన్నామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం డివిజన్ అధ్యక్షులు బి.రజిని, కమిటీ సభ్యులు వై.లలిత, రాజ్యలక్ష్మి, కె.లక్ష్మి పాల్గొన్నారు.

నగరంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

ఎస్ఎఫ్ఐ తూర్పు నగర కమిటీ ఎన్నిక

నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా పి.ఓజశ్విన్, టి.కుమార స్వామి ఎన్నిక

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్: నగరంలో ఐటిఐ, పాలిటెక్నిక్, కృష్ణలంక జూనియర్ కళాశాలలకు నిధులు కేటాయించి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, నూతన భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ విజయవాడ తూర్పు నగర మహాసభలు సున్నపు బట్టీల సెంటర్‌లో గల ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ మహాసభల్లో ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామ్మోహన్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు మాట్లాడారు. సంక్షేమ హాస్టల్ విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ మెస్ అండ్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని వారు అన్నారు. నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ విజయవాడ తూర్పు నగర నూతన కమిటీ వివరాలు

టి.కుమ్మరస్వామి నూతన కార్యదర్శి, పి.ఓజశ్విన్ నూతన అధ్యక్షులు, సహాయ కార్యదర్శిగా ఎం.దుర్గ వాసు, ఎం.హాసిని, కె.గోపి, ఆర్.గుణశేఖర్, కె.తరుణ్, ఉపాధ్యక్షులుగా పి.యోగి సత్య, హరిప్రియ శివాని పి.నాగ కైలాస, ఎస్.ప్రసాద్, కె.యశ్వంత్ కుమార్, పి.సందీప్ కుమార్ మరో 15 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గంజాయి కేసులో ఐదుగురు అరెస్టు

విజయవాడ : సిటి టాస్క్ ఫోర్సు, లా అండ్ ఆర్డర్ బృందాలకు అందిన సమాచారం మేరకు సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కుద్దుస్ నగర్ ఏరియాలో అనుమానంగా తిరుగుతున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు రూ.45 వేల విలువైన 8.7 కేజీల గంజాయిని, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు.

మిర్చికి గిట్టుబాటు ధర ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మిర్చికి కనీసం క్వింటాకు రూ.20వేలు గిట్టుబాటు ధర, వేరు కుళ్ళు తెగులు వల్ల ఎండిపోయిన మిర్చి పంటకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం (క్రాప్ ఇన్సూరెన్స్) ఇవ్వాలని మంగళవారం కలెక్టర్ జి.లక్ష్మీశకు నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గంలో అత్యధికంగా 10 వేల ఎకరాలకు పైగా మిర్చి పంటను రైతులు సాగు చేస్తున్నారన్నారు. ఏటా మిర్చి పెట్టుబడి అనూహ్యంగా పెరగటం ఈ సంవత్సరం రకరకాల కారణాల చేత దిగుబడి తగ్గటం వల్ల రైతులు ప్రస్తుతం మిర్చి 10 నుండి 12 వేల లోపు ధరకే అమ్ముకోవాల్సిన పరిస్థితి రావటం చేత మిర్చి రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారన్నారు. ఈ సంవత్సరం తాలు ఎక్కువగా రావటం కూడా రైతులకు మరింత నష్టం చేకూర్చిందన్నారు. ఎకారానికి మిర్చికి కనీస పెట్టుబడి రూ.2 లక్షలు అవుతున్నందున దిగుబడి 15 నుంచి 20 క్వింటాళ్ళు వస్తున్నందున రైతులకు ఎకరానికి ఒక లక్ష నష్టం వస్తుందన్నారు. రైతులను ఆదుకోవటానికి మిర్చి కనీసం గిట్టుబాటు ధర క్వింటాకు రూ.20వేలు కల్పించి ప్రభుత్వం మార్క్ఫెడ్ ద్వారా మిర్చిని కొనుగోలు చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఒకవైపు గిట్టుబాటు ధరలు లేక రైతులు దిక్కుచోచని స్థితిలో ఉండగా మరోవైపు జనవరి మొదటి వారం నుండి మిర్చి పంటకు వేరు కుళ్ళు తెగులు (విల్ట్) వచ్చి ఎకరాలెకరాలు ఎండిపోతున్నాయన్నారు. 90శాతం పెట్టుబడి పెట్టి పంట చేతికి వస్తున్న తరుణంలో మిర్చి ఎండిపోతున్న నేపథ్యంలో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. రైతులను యూనిట్‌గా తీసుకొని వైరస్ ద్వారా పంట నష్టపోయిన రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ కనీసం ఎకరానికి రూ.50వేలు ప్రభుత్వం ద్వారా ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపిపి సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, జగ్గయ్యపేట మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, గొట్టిపాళ్ళ సురేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

రైతులను ఆదుకోవాలని నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఏరుకుళ్ళు తెగులు వల్ల నష్టపోయిన మిర్చి పంట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం డివిజన్ నాయకులు కాకనబోయిన లింగారావు మాట్లాడుతూ మండలంలోని రామచంద్రుని పేట, షేర్ మహమ్మద్ పేట, తక్కేలపాడు, బూదవాడ తదితర గ్రామాల్లో మిర్చి పంట ఏరుకుళ్ళు తెగులు సోకి పంట ఎండిపోయింది. దీంతో రైతుల చేతికి అందిన పంట నష్టపోవడంతో లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, హార్టికల్చర్ అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఎస్.నాగమణి కోటా కృష్ణ దంతాల నరేంద్ర రావేళ్ళ శేషు వివి.రాంప్రసాద్, వెంకటేశ్వరరావు, షేక్ గౌస్ మియా, కోట రవికుమార్, రామచంద్రన్నపేట సర్పంచ్ మద్దుల రామకృష్ణ, రైతులు పుట్టం అనంత రాములు, ఆరెగడ్డ పెద్ద వెంకయ్య, రాయల నరసింహారావు, కమ్మలపల్లి అప్పారావు, సుక్క యాకోబు, బొల్లు నాగేశ్వరరావు, మద్దుల శ్రీనివాసరావు, మద్దుల లక్ష్మణ, కమ్మలపల్లి వినోద్, సుక్క రాజు, సుక్క శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయించిన రైతులు

గృహాలు కోల్పోయినవారికి నష్టపరిహారమివ్వాలని ధర్నా

ప్రజాశక్తి - మైలవరం : రహదారి విస్తరణలో నివాస గృహాలు కోల్పోయిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి మండలంలోని వెల్వడం ప్రధాన రహదారి వద్ద ధర్నా చేపట్టారు. సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ 2016 సంవత్సరంలో మైలవరం నుండి నూజివీడు వరకు రహదారి విస్తరణలో భాగంగా వెల్వడం, చంద్రాల గ్రామాల్లో ముందస్తుగా ఎలాంటి నోటీసు ఇవ్వకుండా నివాస గృహాలను తొలగించారన్నారు. పలుదఫాలుగా బాధితుల తరపున గతంలో సిపిఎం నిర్వహించిన ఆందోళన కారణంగా కొంతమందికి నష్టపరిహారం అందిందన్నారు. నేటికీ మరి కొంతమందికి నష్టపరిహారం రాలేదన్నారు. అధికారుల నుండి బాధితులకు ఎలాంటి హామీ రాకపోవడంతో మంగళవారం ధర్నా చేపట్టామన్నారు. వెంటనే అధికారులు స్పందించి బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ కె.సుధాకర్ సిబ్బందితో ధర్నాను అడ్డుకునే ప్రయత్నం చేశారు. రెవెన్యూ అధికారులు విజయవాడ ఆర్‌డిఒ చైతన్యకు విషయాన్ని తెలియజేయగా ఆర్‌డిఒ ఫోన్లో బాధితులు సిపిఎం నాయకులు మాట్లాడటంతో ధర్నా విరమించారు. అనంతరం విజయవాడ ఆర్డీవో చైతన్య మైలవరం తహశీల్దార్ కార్యాలయానికి వస్తున్నారని సమాచారంతో సిపిఎం నాయకులు, బాధితులు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్డీవో రాకపోవడంతో తహశీల్దార్ అబ్దుల్ దరియా, ఆర్ఐ కిషోర్ బాధితులను ఒక్కొక్కరిని పిలిచి వారి సమస్య గురించి మాట్లాడారు. ఆర్‌డిఒ దృష్టికి సమస్యలను తీసుకువెళ్తామని తెలిపారు.

రోడ్డుపై ఆందోళన చేస్తున్న బాధితులు

ఆందోళనను అడ్డుకుంటున్న పోలీసులు

ఎంపి చిన్నిని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతపురం ఎంపి

విజయవాడ : అనంతపురం ఎంపి అంబికా జి.లక్ష్మీనారాయణ గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంగళవారం విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపి కేశినేని శివనాథ్‌కు ఎంపి లక్ష్మీనారాయణ పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పార్లమెంట్‌లో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలతో పాటు రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గుర్రం కొండయ్య, విజయవాడ వాల్మీకి బోయ సంఘం అధ్యక్షుడు వరిగే నరసింహారావుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి - జి.కొండూరు : వైసిపిలో ఉన్నోళ్లంతా లోఫర్లు అంటూ కూటమి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వేములకొండ తిరుపతిరావు అన్నారు. మంగళవారం ఆయన జి.కొండూరులోని విలేకరులతో మాట్లాడారు. అనేక కులాలు, మతాలకు చెందిన నాయకులు మహిళలు ఉండే ఒక రాజకీయ పార్టీ నాయకులపై ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని బహిరంగ క్షమాపణలు చెప్పాలని తిరుపతిరావు అన్నారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో అధికారంలోకి వచ్చి ఆ హామీలను అమలు చేయడం సాధ్యం కాదని చెప్పిన వారి నాయకుడిని ప్రశ్నించకుండా ప్రతిపక్ష పార్టీపై దుమ్మెత్తి పోయటంలో వారి రాజకీయ స్వార్థం ఏమిటో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేన్సర్ బాధిత చిన్నారికి సాయం

ప్రజాశక్తి - తిరువూరు : కేన్సర్‌తో బాధపడుతున్న చిన్నారి తస్లీమాకు బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూపు ఆర్థిక సాయం చేసింది. తిరువూరు పట్టణానికి చెందిన బాజీ, రెహానా కుమార్తె (4) చిన్నారి తస్లీమా బసవతారకం కేన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండటంతో కుమార్తె వైద్యానికి ఖర్చులు లేక దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూపు సభ్యులు నాళ్ళ సురేంద్ర, గుడిమెట్ల సాత్విక, సతీష్, కాంతారావు, శివరామ్, రాజ, కోటి, వెంకన్న తదితరులు రూ.25 వేలు ఆర్థిక సహాయ మంగళవారం అందజేశారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి

1న గన్నవరంలో బాలోత్సవం

బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఫిబ్రవరి 1వ తేదీన గన్నవరం బాలోత్సవం ఆధ్వర్యంలో తృతీయ పిల్లల పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం అధ్యక్షులు బొడ్డు నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. 33 ఈవెంట్స్ లో పోటీలు ఉంటాయన్నారు. మొదటి సంవత్సరం 1600మంది పిల్లలు పాల్గొనగా, రెండవ సంవత్సరం 2వేలు హాజరైనట్లు తెలిపారు. తతీయ సంవత్సరం 2,500 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతారని అంచనా వేశామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 29వ తేదీన కూడా తమ ఎంట్రీలను నమోదు చేసుకోవచ్చన్నారు. బాలోత్సవం కార్యనిర్వహక అధ్యక్షులు గన్నె వెంకట్రావు మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న సజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఈ పోటీలు పెడుతున్నట్లు తెలిపారు. పిల్లలు కేవలం చదువుకే పరిమితం కాకుండా సాంస్కృతిక, జనరల్ నాలెడ్జ్ వంటి విభాగాల్లోనూ రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ పోటీలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని విన్నవించారు. పోటీల్లో పాల్గొని పిల్లలతో పాటు ఉపాధ్యాయులకు కూడా భోజన సదుపాయం ఉంటుందన్నారు. ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్ మాట్లాడుతూ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, డీఈవో, సీఈవో, గన్నవరం డిఎస్పిలు ఈ పోటీలను ప్రారంభిస్తారని చెప్పారు. దాతల సహకారంతో బాలోత్స వం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం బ్రోచర్లను ఆవిష్కరిం చారు. బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి పాల్గొన్నారు.

ఎస్ఆర్‌జిఈసి విద్యార్థిని ప్రతిభ

విద్యార్థినిని అభినందిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కేంద్ర మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య నేతత్వంలోని యువజన వ్యవహారాల శాఖ జనవరి 10 నుండి 12వ తేదీ వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్స్ కార్యక్రమం నిర్వహించింది. కఠినమైన, బహుళ-దశల ప్రక్రియ ద్వారా జాతీయ స్థాయిలో 3,000 మందిని ఎంపిక చేయగా స్థానిక శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగానికి చెందిన ఆఖరి సంవత్సరం విద్యార్థిని మట్లపూడి గాయత్రి "టెక్ ఫర్ వికసిత్ భారత్" అనే అంశంపై తన వినూత్న ఆలోచనలను పారదర్శకంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వివరించడం విశేషం. భారతదేశ పరివర్తనకు నాయకత్వం వహించేలా యువతను ప్రోత్సహిస్తూ ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన స్ఫూర్తిదాయకమైన కీలక ప్రసంగం ఈ కార్యక్రమంలో జరిగింది. ప్రత్యేకించి ఈ కార్యక్రమంలో పాల్గొన్న గాయత్రి అండ్ టీం, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడుతో కూడా సంభాషించారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్స్ పది థీమాటిక్ ట్రాక్లలో ఆవిష్కరణ, సమగ్రత మరియు స్థిరత్వాన్ని నొక్కి చెప్పింది. గాయత్రి సాధించిన విజయానికి, ప్రిన్సిపాల్ డాక్టర్ బుర్రా కరుణ కుమార్ అభినందనలు తెలియజేశారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని పోస్టరు ఆవిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, పెన్షనర్ల,నిరుద్యోగ, కాంట్రాక్ట్, ఔటసోర్సింగ్, వివిధ ప్రజా సంఘాలు బలపరిచిన కష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ కష్ణాజిల్లా యూటీఎఫ్ సమావేశంలో పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె ఎ ఉమామహేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్, బి కనకారావు, గౌరవ అధ్యక్షులు జె లెనిన్ బాబు, సహాధ్యక్షులు నీలం ప్రభాకర రావు , జై ఝాన్సీ ఆఫీస్ బ్యారర్స్ పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ పరిశీలన

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించినట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ లోని ఈవీఎంలను భద్రపరిచే గోడౌన్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిశీలించారు. గోడౌన్‌కు సీసీ టీవీ కెమెరాలతో చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. తనిఖీలో ఎలక్షన్ డిటి యం.వి.శ్యామ్ నాథ్, కోఆర్డినేషన్ సెక్షన్ డిటి వై. లక్ష్మీనారాయణ ఉన్నారు.

పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి : కలెక్టర్

తడి,పొడి చెత్త పరిశీలిస్తున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : నగరంలో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పారిశుధ్యం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం 1, 7వ డివిజన్లో పర్యటించి పారిశుద్ధ్యం పరిస్థితులు పరిశీలించారు. చిలకలపూడి పాండురంగ స్వామి టెంపుల్ ప్రాంతంలో జిల్లా కలెక్టర్ డోర్ టు డోర్ పర్యటించి ఇళ్ల యజమానులు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో హౌస్‌హోల్డ్ అందరికీ అవగాహన కల్పించాలని మునిసిపల్ సిబ్బందికి సూచించారు. నగరంలో ప్రతి షాపు ముందు తడి /పొడి చెత్తలు వేయుటకు 2 డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసుకోవాలని, తడి, పొడి చెత్తలను వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు.చెత్త ఎక్కడపడితే అక్కడ పడకుండా డస్ట్ బిన్స్ ఉపయోగించాలని షాపుల యజమానులకు సూచించారు. ప్రతి షాపుల వద్ద నుండి శానిటేషన్ సిబ్బంది వాహనాలలో చెత్తను సేకరించి తరలిస్తారని తెలిపారు. నగరంలో నిర్మించిన డ్రైన్లు అక్కడక్కడ కనెక్టివిటీ లేదని, డ్రైన్ల గ్యాప్ లు అన్ని కనెక్ట్ చేసే పనులు చేపట్టాలన్నారు.బందరు ఆర్డిఓ కే స్వాతి, నగర పాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

పసుపు పంటలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

ప్రజాశక్తి-చల్లపల్లి : ఉద్యానవన ఉద్యానశాఖ, ఎన్. జి.రంగా కషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలవారి సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిధిలోని నడకుదురులో ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వి.మంజు వాణి సహకారంతో పసుపు పంటలో సస్యరక్షణ, కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమం లో ఎన్జీరంగా కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ రైతులు అత్యధికంగా,అధిక మోతాదులో రసాయనాలను ఉపయోగించి పంటలు పండిస్తున్నారని, తగిన మోతాదులో కావలసిన మందులు మాత్రమే ఉపయోగించినచో కూడా అధిక దిగుబడులు సాధించవచ్చు అని సూచించారు. ఉద్యాన విభాగ శాస్త్రవేత్త డాక్టర్ వి.మంజువాణి, కెవికె సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ కే రేవతి, మరియు పామర్రు ఉద్యాన శాఖ అధికారి జె.కీర్తి దేవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు తక్షణమే పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : సామాజిక పెన్షన్ల మంజూరు, తొలగింపుల్లో ప్రభుత్వం నిర్దిష్ట విధానం రూపొందిం చాలని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీలో పక్షవాతానికి గురై మంచానికి పరిమితం అయిన కల్లుగీత కార్మికుడు రాజుల పాటి లంకేశ్వరరావును మంగళవారం పరామర్శించిన ఆయన మాట్లాడుతూ పక్షవాతానికి గురై సంవత్సరానికి పైగా ఎలాంటి జీవనాధారం లేకుండా వున్న లంకేశ్వరావుకు పెన్షన్ మంజూరు చేయకపోవటం బాధాకరమన్నారు .సదరన్ సర్టిఫికెట్ కూడా ఇంతవరకు మంజూరు చేయలేదన్నారు. పెన్షన్ల మంజూరు, తొలగింపుల కొరకు గ్రామాలలో ప్రతి కుటుంబం ఆర్థిక స్థితిగతులను ప్రభుత్వం పక్కాగా సేకరించినప్పుడే, అర్హులైన వారికి మాత్రమే సంక్షేమ పథకాలు సులువుగా అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు సుబ్రమణ్యం, ఎం. సుబ్బారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వం నమోదు

ప్రజాశక్తి-మోపిదేవి : మండల పరిధిలోని బొబ్బర్లంక గ్రామపంచాయతీలో తెలుగుదేశం సభ్యత్వాలు నమోదులో ప్రజలు ఉత్సాహంగా పాల్గొంటున్నారని సర్పంచ్ దుప్పలపూడి గంగాభవాని తెలిపారు. 100 రూపాయలు కట్టి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుంటే రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ముఖ్య లక్ష్యమని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. మోపిదేవి మండలంలోని బొబ్బర్లంక పంచాయతీ శివారు హరిజనవాడలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా తెలుగు దేశం పార్టీ సభ్యత్వాల నమోదు ప్రక్రియను సర్పంచ్ భర్త దోప్పలపూడి జగదీష్, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి రావి రత్నగిరి మంగళవారం పరిశీలించారు.

చెత్తను ఎరువుగా మారిస్తేనే ఆదాయం : డిపిఒ

మాట్లాడుతున్న డిపిఒ జె. అరుణ

ప్రజాశక్తి-గన్నవరం : వర్మీ కంపోస్టు కేంద్రాల నిర్వహణ మెరుగుపడాలని, చెత్తను ఎరువుగా మార్చేందుకు కృషి చేస్తేనే పంచాయితీ ఆదాయం పెరుగు తుందని డిపిఓ జె. అరుణ అన్నారు. మంగళవారం గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యద ర్శులకు, సచివాలయ సిబ్బందికి, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో అరుణ మాట్లాడుతూ.. చెత్త నుంచి సంపద కేంద్రాలను బలోపేతం చేసి ఎరువును విక్రయిస్తే పంచాయతీ ఆదాయం పెరుగుతుందన్నారు. చెత్తను వర్మీ కంపోస్ట్ గా మార్చేందుకు సిబ్బంది పని చేయాలన్నారు. గ్రామంలో ఇళ్ళను మొత్తం పరిశీలన చేసి ఆన్లైన్లో వివరాలు నమోదు చేయాలన్నారు. నూరు శాతం పన్నుల వసూలుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. పాత బకాయిల పైన దష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులతో పాటు ప్రజల నుంచి రావలసిన నిధులు సమకూర్చుకోవడానికి అధికారులు దష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ డిఎల్పిఓ సంపత్ కుమారి, ఈఓపిఆర్డి భారతి పాల్గొన్నారు.

మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలో మామిడి పంటను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఎం నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.వి.ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మాధవరెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడి తోటల్లో నల్లతామర పురుగు వల్ల పంట పూర్తిగా దెబ్బతిందని, ఏ తోటలో, ఏ చెట్టును పరిశీలించినా నల్లతామర పురుగు ధాటికి పూత ఎండిపోయిందని తెలిపారు. ఇప్పటికే నాలుగైదుసార్లు మందులు కొట్టినా ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని, మామిడి రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనుక ప్రభుత్వం స్పందించి వెంటనే మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, పెద్ద వెంకటరెడ్డి, రామిరెడ్డి, జంగా వెంకటరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలంలో గొట్టుముక్కల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందిగామ వ్యవసాయ సహాయ సంచాలకులు కె.శ్రీనివాస్ హాజరయ్యారు. రైతులు సాగుచేసిన పంటలను క్షేత్ర పరిశీలన చేశారు. అనంతరం పంటల సాగు వివరాలు, జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పంటల సాగు వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మట్టి నమూనాలను పరీక్షలు జరిపి అందుకనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. క్రిమి సంహారక మందులు వాడకంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సబ్సిడీ లో అందుబాటులో ఉన్న కిసాన్ డ్రోన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ ఆధికరి కె.విజయ్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట : విసన్నపేట మండలం కొండపర్వ గ్రామంలో మంగళవారం ఎడిఎ శశికళ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వరిలో సస్యరక్షణ, వ్యవసాయ పథకాల గురించి రైతులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజ్యలక్ష్మీ, ఉద్యాన అధికారి నరేంద్ర కుమార్ రెవెన్యూ డి.టి ప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గద్దల బుల్లయ్య వర్ధంతి

ప్రజాశక్తి - విస్సన్నపేట : మండలం తాతకుంట్ల గ్రామ సిపిఎం నాయకులు గద్దల బుల్లయ్య 14వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద సిపిఎం శాఖా కార్యదర్శి గద్దల రాము జెండా ఎగరవేశారు. ఆయన చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విస్సన్నపేట మండలంలో అనేక ప్రజా ఉద్యమాలు సిపిఎం చేసే పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారని తాతకుంట్ల గ్రామంలో అటవీ భూములు పోరాడి సాధించుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గద్దల రామకృష్ణ కోలేటి రమేష్ గద్దల రవి మరియమ్మ గద్దల బుల్లయ్య కుటుంబ సభ్యులు మరియు దంతనపల్లి పౌలు రాజేష్ పి రమేష్ గద్దల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలో సీతారాంపురం యాదవ బజార్‌లో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆదేశాలతో సోమవారం పశుఆరోగ్య శిబిరాన్ని నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, 10వ వార్డు కౌన్సెలర్ కన్నెబోయిన రామలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా రామలక్ష్మి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పశుసంవర్ధక శాఖ ద్వారా పశువులు, జీవాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వారి ఇళ్ల వద్దే పశుఆరోగ్య శిబిరాలు నిర్వహించటం రైతులకు, పశు పోషకులకు చాలా ఉపయోగకరంగా ఉందని ఆమె తెలిపారు. పట్టణంలో సీతారాంపురం 10, 11వార్డుల్లో రైతు వారి కుటుంబాలు పశుపోషణ, జీవాల పెంపకం, పాలు

ఆధారమైన జీవనోపాధిగా జీవిస్తున్నారని ఈ ప్రాంతంలో ఎల్లప్పుడూ పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పశువులకు, జీవాలకు మందులు ఉచితంగా అందజేయాలని జగ్గయ్యపేట పశువైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ భవానీ ప్రసాద్‌ని కోరారు. పశువులకు వైద్యం చేసేందుకు ట్రెవీస్‌ను సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని రైతులకు, పోషకులకు హామీ ఇచ్చారు.

పలుచోట్ల సూర్య ఘర్ అవగాహనా ర్యాలీలు

ఇబ్రహీంపట్నంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలుచోట్ల అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ గురించి ఈ ర్యాలీలో వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండల పరిధిలో తుమ్మల పాలెం గ్రామంలో సూర్య ఘర్ పథకంపై మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పథకం ఉపయోగాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై అవగాహన కల్పించారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, గ్రామ సర్పంచ్ బొమ్ము వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి సరోజ బాయి, ఏటీఎం శోభన్ బాబు, సిసి దుర్గారావు, అంగన్వాడీ టీచర్స్, డ్వాక్రా గ్రూప్ సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. **విస్సన్నపేట :** విస్సన్నపేట మండలం స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఎంపిడిఒ చినరాట్నాలు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సూర్య ఘర్ పథకాన్ని ప్రతి ఒక్క గృహ వినియోగదారులు వినియోగించుకోవాలని రాయితీలతో కూడిన సోలార్ గ్రూప్ టాప్ వినియోగించుకోవాలని విద్యుత్ ఖర్చు తగ్గించుకోవాలని తెలియజేస్తూ మంగళవారం ర్యాలీ నిర్వహించారు. **జగ్గయ్యపేట :** పట్టణ పురపాలక సంఘం పరిధిలో ర్యాలీలో ఎంఎల్ఎ శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరరావు, డిప్యూటీ కలెక్టర్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ రాబోవు భవిష్యత్ కాలం మొత్తం సౌరశక్తి మీద ఆధారపడి ఉంటుందని ప్రతి ఒక్కరు సోలార్‌ని ఏర్పాటు చేసుకుని ఖర్చును ఆదా చేసుకోవచ్చున్నారు. **మైలవరం :** ప్రధాన మంత్రి సూర్య ఘర్ ర్యాలీని మంగళవారం మైలవరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుండి పంచాయతీ సెంటర్ వరకు ర్యాలీ చేసి మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఒ లావణ్య కుమారి, సివిల్ సప్లైస్ డిఎం శ్రీనివాస్, సర్పంచి భార్గవి, ఎంపీడీవో అనురాధ, తాసిల్దార్ అబ్దుల్ దరియా, వివిధ శాఖల అధికారులు విద్యార్థులు, పాల్గొన్నారు. చిల్లకల్లులో ప్రధాన వీధుల్లో మంగళవారం ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ప్రోగ్రాం కింద రాయితీతో 'మీ ఇంటిపై సోలార్ రూట్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లులను తగ్గించుకోండి' అంటూ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఇన్‌స్టలేషన్ గృహాలను అధికారులు సందర్శించారు. సోలార్ వినియోగదారుల నుండి అధికారులు ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన ప్రోగ్రాం జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరరావు, జగ్గయ్యపేట మండలం ఇన్చార్జి డ్వామా పీడీ ఎ.రాము, మండల అభివృద్ధి అధికారి జి.నితిన్, తహశీల్దార్ పి.మనోహర్ పాల్గొన్నారు. **రెడ్డిగూడెం :** ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకం గురించి రెడ్డిగూడెం మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి బాలాజీ కుమార్ మాట్లాడారు. ఇఒపిఆర్‌డి ప్రభాకర్, డిప్యూటీ తహశీల్దార్ సతీష్, టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, ఎపిఎం రామకృష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ కుమారి, రెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శి రామారావు అంగన్వాడీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో తిష్ట వేసిన సమస్యలను మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ దష్టికి ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా బొర్రా కిరణ్ మాట్లాడుతూ కొండపల్లి మునిసిపాలిటీ ఎన్నిక గురించి, బి కాలనీ దగ్గర నుండి ఎర్ర బ్రిడ్జ్ వరకు గల ప్రధాన రహదారి వెడల్పు చేయాలనీ వారికి వినతి పత్రము ఇచ్చినట్లు తెలిపారు. కార్పొరేషన్ మరియు మునిసిపాలిటీ లలో ఖాళీగా వున్న మునిసిపల్ పదవుల ఎంపికకు వచ్చే నెల 3 వ తేదీ లోపల పూర్తి చేయాలనీ నోటిఫికేషన్ జారీ చేశారని, కానీ ఆ నోటిఫికేషన్‌లో కొండపల్లి గురించి ప్రస్తావన రాలేదు అనే విషయం గుర్తు చేసినట్టు తెలిపారు. వెంటనే దీనిపై పూర్తి అవగహన కలిగి వున్న స్థానిక శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఏమైనా టెక్నీకల్ ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరించి అభివృద్ధి కుంటుపడిన కొండపల్లి మునిసిపాలిటి ని కాపాడాలని బొర్రా కిరణ్ కోరారు.

లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - తిరువూరు : అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తిరువూరు అర్‌డిఒ కార్యాలయం ముందు బాధిత పేదలు, నాయకులు కార్యకర్తలు మంగళవారం ధర్నా చేశారు. దీనికి హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో సెంటు చొప్పున ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోని వారందరికీ జీవో సవరించి పట్టణంలో రెండు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాల మంజూరు చేయాలని జరిగే ఉద్యమం ఫిబ్రవరి 26 వరకు కొనసాగుతుందన్నారు. అర్జీదారులను సమీకరించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. ఖజానా ఖాళీ అయిందని చెబుతున్న చంద్రబాబు ఖజానా ఎప్పుడు ఖాళీ అయిందో చెప్పాలన్నారు. ఎన్నికల్లో అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని

మాట్లాడుతున్న రామకృష్ణ

చేసిన వాగ్దానాన్ని చంద్రబాబు ప్రభుత్వం 8 నెలలవుతున్నా అమలు చేయకపోవడం సిగ్గు చేటన్నారు. ప్రజల నుండి సేకరించిన అర్జీలను ఆర్డిఓ కె.మాధురికి రామకృష్ణ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య, నాయకులు నాగుల్ మీరా, ఎం.ఉదయ్, ఎస్‌కె.సభాని, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో జగ్గయ్యపేట అర్బన్, జగ్గయ్యపేట గ్రామీణ మండలం, వత్సవాయి మండలాలకు ఒక్కొక్కదానికి ఒకటి చొప్పున మూడు బ్రాందీ షాపులు మంజూరైనట్టు సిఐ కె.గురవయ్య చెప్పారు. గౌడ సామాజిక వర్గానికి రిజర్వ్ చేయబడిన ఈ షాపులకు రూ.2లక్షలు తిరిగి ఇవ్వని డిపాజిట్ చెల్లించి లాటరీలో పాల్గొనాలన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు ఇవ్వొచ్చని, తహశీల్దార్ ధ్రువీకరించిన కుల, నివాస పత్రాలు సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు కార్యాలయంలో సబ్ ఇన్‌స్పెక్టర్ 98660 58771, 9440902461 ఫోన్ చేసి వివరాలు పొందాలని కోరారు.

ఎస్ఐ రామకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఎన్‌టిఆర్ జిల్లాలో ఏకైక ఉత్తమ ఎస్ఐగా అవార్డు ప్రశంసా పత్రాన్ని పొందిన విస్సన్నపేట ఎస్ఐ జి.రామకృష్ణను పట్టణ టిడిపి తరపున పట్టణ అధ్యక్షుడు మర్రిబోయిన వెంకటేశ్వరరావు (చిన్నోడు) అధ్యక్షతన టిడిపి నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు సాంబారు నాగలక్ష్మి, ఆర్యవైశ్య ప్రముఖులు వైభవ్ నాగేశ్వరావు, కంభం పాటి బదరినాథ్, అనుమోలు శివబాజీ, తుమ్మలపల్లి అనిల్ పాల్గొన్నారు.

వివేకానంద విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - మైలవరం : యూనిఫైడ్ కౌన్సిల్ వారు నిర్వహించిన యూనిఫైడ్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ 2024-2025లో స్థానిక వివేకానంద విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎంవి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ లెవెల్‌లో 100 లోపు 15 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

భవిష్యత్తు అవకాశాలపై చర్చ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు శ్రీవాహిణి ఇంజినీరింగ్ కళాశాలలో భవిష్యత్తు అవకాశాలపై ఏస్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం చర్చా సమావేశం నిర్వహించారు. గేట్ ప్రవేశ పరీక్ష, ఏవిధంగా ప్రిపేర్ అవ్వాలో క్లుప్తంగా అకాడమీకి చెందిన కోచ్ రమేష్ వివరించారు. గేటు ప్రవేశ పరీక్ష ద్వారా స్టేట్, సెంట్రల్ గవర్నమెంట్ ప్రైవేట్ సెక్టార్‌లలో వివిధ ఉద్యోగ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.నాగేంద్రబాబు, కళాశాల చైర్మన్ వెంకటేశ్వరరావు, కార్యదర్శి ఊటుకూరు సుబ్రహ్మణ్యం, కరెస్పాండెంట్ పోట్రు నాగేశ్వర రావు, ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు, కోఆర్డినేటర్ డాక్టర్ కె.కిరణ్ కుమార్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

64 మందికి జరిమానా

విజయవాడ : నగరంలోని 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 64 కేసులలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వ్యక్తులకు జరిమానా విధించారు. సదరు వాహనదారులను సంబంధిత కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి వెంకటేశ్వర శర్మ, లెనిన్ బాబు మొత్తం 64 మందిలో 11 మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున మిగిలిన 53 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు.

రహదారి భద్రత వారోత్సవాలు

ప్రజాశక్తి-కంకిపాడు : రహధారి భద్రత వారోత్సవాలలో భాగంగా గన్నవరం డిఎస్‌పి చలసాని శ్రీనివాస్‌రావు, పెనమలూరు లాఅండ్ ఆర్డర్ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, పెనమలూరు ట్రాఫిక్ సిఐ వెంకట నారాయణ, ఆర్‌టిఓ శ్రీనివాస్‌లు వారి సిబ్బందితో కలిసి హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రాముఖ్యత తెలియజేస్తూ హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి శ్రీనివాస్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడుపునపుడు ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్ ధరించటం వలన మనల్ని మనం కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సిసి రోడ్లు ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా

కపిలేశ్వరపురంలో సిసి రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పామర్రు ఎంఎల్ఎ వర్ల కుమార్ రాజా అన్నారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం గ్రామంలో రెండు సిమెంట్ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కపిలేశ్వరపురం గ్రామాభివృద్ధి కృషి చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముందుగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, కొల్లిపర బాబీ, తాతినేని ప్రదీప్, కొడాలి కోటేశ్వరరావు, జక్క శ్రీనివాసరావు, తాతినేని సాయిదత్, నీటి సంఘం అధ్యక్షులు నాదెళ్ల సుబ్రహ్మణ్యం, లింగమనేని బాబురావు, కంచర్ల సురేష్ , బాషా తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగింపుపై నిర్లక్ష్యం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం చిక్కవరం అడ్డరోడ్డు వద్ద ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. రూ. 17 కోట్లతో రోడ్డు నిర్మిస్తున్నారు కానీ రోడ్డు ప్రక్కన ఆక్రమించుకొని వేసిన కొట్లు తొలగించాలని చిక్కవరం, గోపర గూడెం, గొల్లంపల్లి, బిబి గూడెం ప్రజలు అధికారులను కోరారు. నాలుగు రోడ్లు సెంటర్ కావటం అటునుండి వచ్చే వాహనాలు అక్రమాలను వల్లనే రోడ్ కనిపించక పోవటం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అందువల్ల ప్రమాదాలు జరకుండా ఉండేం దుకు ఆక్రమణలు తొలగించేం దుకు చర్యలు తీసుకోవాలని కోరారు. నాలుగు రోడు సెంటర్లో ఆగిరిపల్లి నుండి గన్నవరం వయ టు విజయవాడ వెళ్లే క్వారీ లారీలు , బస్సులు వాహనాలు వెల్లుతుంటాయి. నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల సెంటర్ నుండి వచ్చే గోపవరపుగూడెం చిక్కవరం నుండి వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అక్కడే గత ఏడాది అదే చోట నాలుగు ప్రమాదాలు జరిగి నలుగురు మరణించారని పలువురు ఆరోపించారు. అలాగే అక్రమాల కింద గన్నవరం వెళ్లేవాటర్ పైపు లై ను మెగా గ్యాస్ పైపులు కూడా ఉన్నాయి. అక్రమాల్లో ప్రభావం కూడా గ్యాస్ లీక్ అయ్యే ప్రమాదం చోటుచేసుకోకుండా ప్రజలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు.

రోడ్డు పక్కన ఆక్రమణలు

పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామీణ ప్రాంతాల్లో పశు పోషణ చేపట్టే రైతులకు ఉపయోగం కోసం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్, పశువుల సంత గ్రామాభివద్ధి సంఘం సభ్యులు వల్లభనేని వెంకట సుబ్బారావు, ఉమామహేశ్వరరావు కోరారు. స్థానిక ఏరియా వెటర్నరీ హాస్పటల్లో పశు ఆరోగ్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో గేదెలు, మేకలు, గొర్రెలకు పరీక్షలు నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సి శ్రీనివాస్, ఉప సహాయ సంచాలకులు డాక్టర్ లక్ష్మి నారాయణ, పశు సంవర్ధక సిబ్బంది పాల్గొన్నారు. : **ప్రజాశక్తి మోపిదేవి :** మండల పరిధిలోని బొబ్బర్లంక గ్రామంలో గల పశు వైద్యశాల లో ఉచిత పశు ఆరోగ్య వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. మండల పశు వైద్య అధికారి నందకిషోర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ దొప్పలపూడి గంగాభవాని ప్రారంభించారు. అనంతరం ఉచితంగా రైతులకు పశు వుల మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందు వేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు దొప్పలపూడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి మండలంలో వైద్య శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని ఘంటసాలపాలెంలో ఉన్న ప్రాథమిక పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు చిన్న దళితవాడకు చెందిన వంపుగాని మూర్తి తన తండ్రి రాఘవులు జ్ఞాపకార్థం స్టీల్ ప్లేట్లు గ్లాసులను మంగళవారం పంపిణీ చేశారు. పదివేల రూపాయలు విలువగల 40 ప్లేట్లు, 40 గ్లాసులను సర్పంచ్ ధోనే రజిని, వంపుగాని మూర్తిలు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ధోనే వెంకటేశ్వరరావు, వంపుగాని బాబురావు ,ఉపాధ్యాయులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం : సిఐ

గుడ్లవల్లేరు మండలంలో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రోజూ రోజుకి పెరుగు తున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ సూచించారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు ఆదేశాల మేరకు, చిలకలపూడి సిఐ షేక్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో, మచిలీపట్నం ఆదిత్య డిగ్రీ కాలేజీలో ప్రత్యేక సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల రకాలు, అవి ఎలా జరుగుతాయి, వాటి నుండి స్వీయ రక్షణ పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు. నకిలీ ఇమెయిల్స్, మెసేజ్‌లు లేదా లింకులు ద్వారా వ్యక్తిగత సమాచారం దొంగిలించడం, బ్యాంకింగ్ ఫ్రాడ్‌లు ఫేక్ కాల్స్ లేదా ఎస్ఎంఎస్ ల ద్వారా బ్యాంకింగ్ సమాచారాన్ని పొందడం, నకిలీ ఖాతాలు, హ్యాకింగ్. ఆన్‌లైన్‌లో వేధింపులు ,డేటాను లాకింగ్ చేసి విడుదల కోసం డబ్బు అడగడం, వర్క్ ఫ్రమ్ హెూం జాబ్ పేరిట, టాస్క్ పేరిట మీ దగ్గరే నగదు గుంజడం వంటివి చోటు చేసుకుం టాయన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌కు కాల్ చేయాలన్నారు. అలాగే సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం పంచుకోవడంలో జాగ్రత్త వహించాలన్నార ు.**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మత్తు పానీయాభారిన పడకుండా క్రమశిక్షణతో విద్యార్థులు ఉండాలని గుడివాడ రూరల్ సీఐ సోమేశ్వరరావు కోరారు. స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో గుడివాడ సి.ఐ ఎస్.ఎల్.ఆర్.సోమేశ్వరావు, గుడ్లవల్లేరు ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ ముఖ్య అతిధులుగా విద్యా ర్థుల భద్రత, సైబర్ మోసాలు, నేరాలుపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ఎన్.రాజశేఖర్, విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం మండలం దావాజిగూడెంలోని అంగన్ వాడి సెంటర్‌లో అంగన్ వాడి కార్యకర్తలకు మాదకద్రవ్యాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్కుషాప్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ జాకబ్ రాజు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సుకు మాదకద్రవ్యాల నియంత్రణ ఎంతో ముఖ్యమని, యువత ఉజ్వల భవిష్యత్‌ను నాశనం చేసే మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా రూపుమా పేందుకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు ఉద్యమంలా ప్రతిఒక్కరూ సామజిక బాధ్యతగా ముందుకు రావాలని అన్నారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ డి విజయరాణి, అంగన్ వాడి సూపర్ వైజర్ సత్యవాణి, అంగన్ వాడి సెంటర్ దావాజిగూడెం సెక్టార్ 2 విభాగాల టీచర్స్ పాల్గొన్నారు.

చేపల చెరువులో విషప్రయోగం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం మెరకనపల్లి గ్రామంలో పంచాయతీ చేపల చెరువులో విష ప్రయోగం జరిగిందని పాటదారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. పోలీసులు తక్షణమే స్పందించి గ్రామానికి సంబం ధించిన చేపల చెరువులో విషం కలిపిన వాళ్లని గుర్తించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. మంగళవారం తెల్లారేసరికి చెరువులో చేపలన్ని చనిపోయి తేలి ఒడ్డుకు కొట్టుకొచ్చినట్లు చెప్తున్నారు. సుమారు 2 లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని పాటదారుడు యడ్లపల్లి శివప్రసాద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. పంచాయతీ వారు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

సురేష్‌బాబును సన్మానిస్తున్న దృశ్యం

డిఇఇ సురేష్‌బాబుకు సన్మానం

ప్రజాశక్తి-చల్లపల్లి : గణతంత్ర వేడుకల సంద ర్భంగా మచిలీపట్నంలో జరిగిన వేడుకలలో పంచాయతీరాజ్ శాఖ ఉత్తమ డిఈఈ గా గుర్తింపు పొందిన కలెక్టర్ నుండి ప్రశంసా పత్రం అందుకున్న డిఈఈ సురేష్ బాబును మంగళవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో చల్లపల్లి ఏఈఈ బొప్పన శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. విధి నిర్వహణలో సురేష్ బాబు ఉత్తమ సేవలు అందిస్తున్నారని చల్లపల్లి మండల పంచాయతీరాజ్ ఏఈఈ బొప్పన శ్రీనివాసు అన్నారు. మండలంలోని గ్రామ సచివాలయాల ఇంజినీరింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ న్యాయవాది బెజవాడ బిక్షమయ్య పై కేసు నమోదు చేయటాన్ని నిరసిస్తూ రెండవ రోజు మంగళవారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్ని పాక సుందర్ రావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. అనంతరం బైకులపై కోర్టు నుండి ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు నిరసన ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ సర్కిల్లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన కార్యక్రమం తెలిపారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి నిరసన తెలిపి అనంతరం కార్యాలయ సిబ్బందికి న్యాయవాదిపై అక్రమ కేసును ఎత్తివేయాలని, వత్సవాయి ఎస్సైని సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుందర్ రావు మాట్లాడుతూ న్యాయవాదిపై అక్రమంగా కేసు నమోదు చేయడం దారుణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బత్తుల వెంకటరామయ్య, యర్రమాసు ధనుంజయుడు, రాయపూడి శ్రీనివాసరావు, కే నాగేశ్వరరావు, సామినేని వెంకటేశ్వరరావు, పసుపులేటి సత్య శ్రీనివాసరావు, ఎం కష్ణయ్య, ఎం ఆంజనేయులు, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న న్యాయవాదులు

పిబి సిద్ధార్థ ఎన్‌సిసి విజయంత పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయంత 2.0 (భారత సైన్యంలో మొదటి స్వదేశీయుద్ధట్యాంకు) పేరుతో విజయవాడలోని పి.బి. సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బాలికల ఎన్.సి.సి. బెటాలియన్ (4ఎ) ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు క్రీడలు, ఇతర పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. నగరంలోని 14 స్కూళ్ళు, ఆరు కాలేజీల నుంచి 537 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రన్నింగ్, త్రోబాల్, పోకో, టగ్ ఆఫ్ వార్ తదితర క్రీడాంశాల్లో జరిగిన పోటీల్లో ఓవరాల్ మొదటి బహుమతి నలంద కళాశాల, రెండో బహుమతి రామవరప్పాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. డ్రిల్, పోస్టర్ పెయింటింగ్ పోటీల్లో మేరిస్ స్టెల్లా కాలేజి, వక్తృత్వం, ఫ్లాగ్ ఏరియా పోటీల్లో నలంద కాలేజి, సోలో డాన్స్‌లో లక్కిరెడ్డి బాలిరెడ్డి కాలేజి, గ్రూప్ సింగింగ్ పోటీల్లో రామవరప్పాడు జడ్పీ స్కూలు, గ్రూప్ డాన్స్ లో గొల్లపూడి ఎట్కిన్సన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ముఖ్య అతిథి కమాండింగ్ ఆఫీసర్ (4 మిగాళ్స్ బెటాలియన్) కల్నల్ బలిందర్ సింగ్, ఇన్ విక్టా కెరీర్ కన్సల్టెన్సీ వ్యవస్థాపకులు జొన్నలగడ్డ వివేకానందమూర్తి, గణేష్ గిఫ్ట్ అధిపతి గణేష్, ఎపెక్స్ కన్సల్టెన్సీకి చెందిన దీపిక, ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల బహుమతులు అందజేశారు. విజయంత కన్వీనర్, బాలికల బెటాలియన్ (4ఎ) ఎఎన్ఒ లెఫ్టినెంట్ డాక్టర్ సిహెచ్.వి. రోహిణికుసుమ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ఆయకట్టు చివరి భూములకు నీరు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : సాగర్ ఆయకట్టు చివరి భూములకు కూడా నీరందించటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని రెడ్డిగూడెం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రామచంద్రాపురం హెడ్ రెగ్యులేటర్ వద్ద సరఫరా అవుతున్న సాగర్ జలాలను ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ కోట వీరబాబు, ఆళ్ల గోపాలకృష్ణ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూజివీడు బ్రాంచ్ కెనాల్ మైలవరం బ్రాంచ్ కెనాల్ పరిధిలోని ఆయకట్టు చివరి భూముల వరకు ఎంఎల్‌ఏ వసంతకృష్ణ ప్రసాద్ సారథ్యంలో ఆయన సూచనల మేరకు సాగర జలాలను అందించేందుకు గానూ ఈ నెల 31న తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ ఇరిగేషన్ శాఖ అధికారులతో చర్చించి సాగర్ జలాల సరఫరాను పెంచి ఫిబ్రవరి 1 నుంచి వారాబంది ప్రకారం మైలవరం నూజివీడు బ్రాంచ్ కెనాల్‌కు సాగర్ జలాలను సరఫరా చేయనున్నట్లు తెలిపారు.

షాపుల్లో నిఘా నేత్రాలు ఉంచాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని హైవే వద్ద గల వెంకట సాయి ఫుడ్ ప్లాజా కాన్ఫరెన్స్ హాల్‌లో విజయవాడ సిపి ఆదేశాలు, నందిగామ సబ్ డివిజన్ ఏసిపి తిలక్ సూచనల మేరకు సిసి కెమెరాల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. జగ్గయ్యపేట పట్టణ పోలీసులు ఆధ్వర్యంలో ప్రైవేటు మెడికల్, హెల్త్ ల్యాబ్‌లు, పలు వ్యాపార పోలీస్ సురక్ష టీం సభ్యులకు, మెడికల్ ఫీల్డ్‌కు సంబంధించిన అన్ని విభాగాల వారితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిఐ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో నేరాల నివారణ కోసం నిఘా నేత్రలు కోసం సిసి కెమెరాలను ప్రతి షాపులు, ప్రైవేటు హాస్పిటల్స్, మెడికల్ ల్యాబ్‌ల వద్ద ఏర్పాటు చేసి, నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణ యస్ఐ జి.రాజు మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా 25 కేంద్రాలను గుర్తించారు. ఈ కేంద్రాల నుండి 100 సిసి కెమెరాలను నూతనంగా ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ యస్ఐ 2 యం వెంకటేశ్వరరావు, డాక్టర్స్, మెడికల్, ల్యాబ్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట మండలం నర్సాపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి పరీక్ష మోడల్ పేపర్స్‌ను విద్యార్థులకు అందించారు. దాత వైభవ్ జ్యువెలర్స్ అధినేత కుక్కడపు వెంకట నాగేశ్వరరావు సహకారంతో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా కుక్కడపు వెంకట నాగేశ్వరావు, నరసాపురం గ్రామానికి చెందిన గోట్టేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు (బుడ్డయ్య), విస్సన్నపేట గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నరసింహారావు, జడ్‌పిహెచ్‌ఎస్ నరసాపురం ప్రధానోపాధ్యాయురాలు శోభ లత, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బిసిహెచ్‌వి. సూర్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిసిహెచ్.వి.సూర్యనారాయణ మాట్లాడుతూ యుటిఎఫ్ రూపొందించిన ఈ మోడల్ పేపర్లను

ఉపయోగించుకొని 100శాతం ఉత్తీర్ణత కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి జడ్‌పిహెచ్‌ఎస్ నరసాపురం ప్రధానోపాధ్యాయులు శివ భారతి అధ్యక్షత వహించారు.

రామచంద్రాపురం రెగ్యులేటర్ పరిశీలన

ప్రజాశక్తి - విస్సన్నపేట : ఉమ్మడి కృష్ణాజిల్లా నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ పరిధిలోని 3వ జోన్లో సాగునీరు రాక ఆయకట్టులో తీవ్రమైన సాగునీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో మంగళవారం రామచంద్రాపురం 117వ కి.మీ. రెగ్యులేటర్‌ను ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోట వీరబాబు, వైస్ చైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పరిశీలించారు. వీరివెంట ఎడమ కాలువ విస్సన్నపేట సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎం.ఆర్. మెహిద్దీన్, నూజివీడు ఎన్.ఎస్.పి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. సంతోష్ మరియు ప్రాజెక్టు కమిటీ 2, 3 జోన్ల పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లతో ఉన్నారు. అనంతరం ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోవటంవల్ల సాగునీటి రంగంపై దాని ప్రభావం అధికంగా ఉందని, ఎడమ కాలువ 2, 3 జోన్లకు తెలంగాణా నుండి 32.25 టి.ఎం.సి.లు సాగర్ జలాలు రావలసి ఉండగా ప్రస్తుతం 11 టిఎంసీలు మాత్రమే విడుదలయ్యాయని అన్నారు. అనంతరం నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్లో తిరువూరు, నూజివీడు, గన్నవరం, దెందులూరు, మైలవరం, నందిగామ నియోజకవర్గాలలోని 2.11 లక్షల ఎకరాల ఆయకట్టులో రైతులు మిర్చి, పొగాకు, పత్తి, మొక్కజొన్న, జొన్న, మినుము, పెసర తదితర ఆరుతడి పంటలు

సాగుచేశారని అన్నారు. 3వ జోను కృష్ణానది యాజమాన్య బోర్డు గత డిసెంబరులో 12 టిఎంసిల సాగునీటిని విడుదల చేయమని ఆయన కోరారు. పైనుంచి వస్తున్న సాగర్ జలాలను ప్రతి బ్రాంచి కాలువలోను, మేజర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్లు, నీటి సంఘాల అధ్యక్షులు, ఎన్.ఎస్.పి అధికారులతో సమన్వయంగా ఉండి నీటి వృథాను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో 3వ జోన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు దేవినేని సత్యనారాయణ, రాపర్ల బాలకృష్ణ, కాపా రాంబాబు, ఇనుగంటి శోభన్ బాబు, కొల్లి వెంకట శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి వెంకటస్వామి, కటారి కోటేశ్వరరావు, 2వ జోన్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు గంధ్ర ప్రసాద్, కానూరి హనుమంతరావు, విస్సన్నపేట, మైలవరం, నూజివీడు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కె.రామదాసు, వి.సీతారామప్రభు, కె.సీతారావమ్మ, నీటి సంఘాల అధ్యక్షులు జంగా చెంచురెడ్డి, కపులూరి రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రతిరోజూ బాదం తినడంతో ఆరోగ్య ప్రయోజనాలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ :

ప్రతి రోజూ బాదం తినడంతో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ప్రముఖ పోషకాహార నిపుణులు మాక్స్ హెల్త్‌కేర్ హెడ్ రీతికా అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రోజువారీ ఆహారంలో బాదం చేర్చుకోవడం వల్ల మంచి ప్రయోజనం ఉందన్నారు. కాలిఫోర్నియా బాదం, మెగ్నీషియం, ప్రోటీన్, రిబోఫ్లేవిన్, జింక్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, మరిన్నింటితో సహా 15 ముఖ్యమైన పోషకాలకు మూలం అన్నారు. విటమిన్ ఈ గొప్ప మూలం బాదం అని, ఇది ఆరోగ్యకరమైన, మెరిసే చర్మానికి తోడ్పడుతుందని తెలిపారు. ప్రోటీన్ గొప్ప మూలం, కాలిఫోర్నియా బాదం అని, ఇది కండర ద్రవ్యరాశి పెరుగుదల, నిర్వహణకు మద్దతు ఇచ్చే పోషకంగా నిలుస్తుందని తెలిపారు. బాదంలో విటమిన్ బి2, మెగ్నీషియం, భాస్వరం వంటి ముఖ్యమైన పోషకాలు ఉన్నాయని తెలిపారు. ఇవి ఆహారాన్ని శక్తిగా మార్చడంలో కీలక పాత్ర పోషిస్తాయని, కొన్ని బాదం గింజలు, కడుపు నిండిన అనుభూతిని కలిగించటంలో సహాయపడతాయని తెలిపారు.. బాదంను సమతుల్య ఆహారంలో చేర్చినప్పుడు, మొత్తం, ఎల్డీఎల్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయని తేలిందని తెలిపారు. కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాల నుండి రక్తంలో చక్కెర పెరుగుదలను తగ్గించడంలో బాదం సహాయపడుతుందని తెలిపారు. సమతుల్య ఆహారంలో బాదంపప్పును క్రమం తప్పకుండా చేర్చుకోవడం వల్ల రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు.

క్రీడలు మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : విష్ణు ప్రియా నగర్‌లో ఉన్న బాక్స్ క్రికెట్ వారి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బాక్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను పట్టణంలోని స్కూల్స్‌కు మూడు రోజులుగా నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు మంగళవారం చిల్లకల్లు, జగ్గయ్యపేట ఎస్ఐలు టి.సూర్య శ్రీనివాస్, రాజు చేతుల మీదుగా బహుమతి ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడుతూ క్రికెట్, కబడ్డీ లాంటి క్రీడలు పిల్లల మానసిక, శరీరక ఎదుగుదలకు ఉపయోగపడతాయని, పిల్లలు సెల్‌ఫోన్లో వీడియో గేమ్స్ ఆడటం తగ్గించి క్రికెట్, కబడ్డీ లాంటి ఆటలు ఆడాలని పిల్లల

తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని కోరారు. ఈ టోర్నమెంట్లో మొదటి విజేతగా బాయ్స్ హైస్కూల్, రెండో విజేతగా తపోవన్ స్కూల్ విద్యార్థులు విజయం సాధించారు. ఈ సందర్భంగా విజేతలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాక్స్ క్రికెట్ నిర్వహకులు, పాఠశాల ఉపాధ్యాయులు కంచేటి హనుమంతరావు, కృష్ణయ్య, వినోద్, ఇన్నెంట్ మరియు తపోవనం ప్రిన్సిపల్ సుధీర్, పిటి విజయ్, వెంకట సన్నీ హాస్పిటల్ అధినేత మార్తి వీరకృష్ణ, స్థానికులు ఆదినారాయణ, గుప్తా సురేష్, శ్రీనివాసరావు, రామకృష్ణ, కార్తీక్, నరేష్ విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

అధునాతన ఫీచర్లతో ఒప్పో రెనో13 సిరీస్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రెనో13 సిరీస్ 5జీని ఒప్పో ఇండియా అధికారికంగా విడుదల చేసిందని సంస్థ రీజినల్ ఇన్చార్జ్ కె.సుదర్శన్ తెలిపారు. నగరంలోని ఒప్పో షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. స్మార్ట్‌ఫోన్ అనుభవాన్ని పునర్నిర్వచించేలా దీన్ని తయారు చేశారని తెలిపారు. దీనిలోని మీడియాటెక్ డైమెన్సిటీ 8350 ఎస్ఒసితో శక్తినిచ్చే ఫ్లాగ్‌షిప్ స్థాయి కెమెరా సిస్టమ్‌ను కలిగి ఉందని అన్నారు. ఇమేజింగ్, ప్రొడక్టివిటీ రెండింటినీ అందించేలా అత్యాధునిక ఏఐ ఫీచర్లు కలిగిన, రెనో13 సిరీస్ అసాధారణమైన పనితీరును అందించేలా తయారు చేశారని తెలిపారు. తన అల్ట్రా డ్యూరబుల్ డిజైన్‌తో, ఈ సిరీస్ రెనో13, రెనో13 ప్రోతో సహా.. నీరు, ధూళి నిరోధకత కోసం ఐపీ66, ఐపీ68, ఐపీ69 సర్టిఫికేషన్లను కూడా కలిగి ఉంది అన్నారు.. ఈ స్మార్ట్‌ఫోన్‌లు ఇప్పుడు మెయిన్‌లైన్ రిటైల్ అవుట్‌లెట్‌లు, ఒప్పో ఇ-స్టోర్, ఫ్లిప్కార్ట్ ద్వారా కొనుగోలుకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

యాక్సిస్ నుంచి యాక్సిస్ ఇండెక్స్ ఫండ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ సంస్థ, ఇండెక్స్ ఫండ్‌ను ఆవిష్కరించిందని సంస్థ ప్రతినిధి ఎం.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ) 2025 జనవరి 24న ప్రారంభమై ఫిబ్రవరి 7 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. నిఫ్టీ500 మొమెంటం 50 టిఆర్ఐ ఈ ఫండ్‌కి ప్రామాణికంగా ఉంటుందని తెలిపారు. మరింత సరళతరంగా, తక్కువ వ్యయాలతో కూడుకున్న సాధనం ద్వారా, వృద్ధి గతిలో ఉన్న స్టాక్స్ అందించే ప్రయోజనాలను పొందేందుకు, ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దేశీయంగా పెట్టుబడులకు సంబంధించి ప్యాసివ్ వ్యూహాలపై భారతీయ ఇన్వెస్టర్లలో పెరుగుతున్న ఆసక్తిని ఈ కొత్త ఫండ్ ప్రతిబింబిస్తుందన్నారు. ఖర్చులు తీసివేయడానికి ముందు, ట్రాకింగ్ ఎర్రర్‌కి లోబడి, నిఫ్టీ500 మొమెంటం 50టిఆర్ఐకి అనుగుణమైన రాబడులను అందించాలనేది ఈ స్కీము లక్ష్యమని తెలిపారు.

రోడ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : 50వ డివిజన్లో రోడ్డు మరమ్మతులు పనులు చేపట్టినట్లు కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. మంగళవారం ఈ మేరకు మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. గున్నా బత్తుల అచ్చయ్య వీధి, సాయిబాబా గుడి వీధి, వాటర్ పైప్‌లైన్ కోసం తగిన రోడ్లలో మరమ్మతులు చేపట్టారు. స్థానికులు ఎస్కె బాజీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్ శానిటరీ సెక్రెటరీ ప్రవీణ్ పాల్గొన్నారు.

మరమ్మతులు పనులు చూస్తున్న సత్యబాబు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.